క్లుప్తంగా

నేడు నేతలతో మంత్రి మేరుగ నాగార్జున భేటీ

మద్దిపాడు: మండలంలోని పార్టీ నాయకులతో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగ నాగార్జున భేటీ కానున్నట్లు మండల కన్వీనర్ మండవ అప్పారావు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీపీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామ పెద్దలు హాజరు కావాలని కోరారు.

సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఒంగోలు టౌన్: నూతన సంత్సరాన్ని పురస్కరించుకొని కార్మికులు మరింత స్ఫూర్తితో పోరాటాలకు సంసిద్ధం కావాలని చీకటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నాయకులు కె. సామ్రాజ్యం, ఎం.శ్రీలక్ష్మి, టి.విజయ, యు.రత్నకుమారి, పి.కోటేశ్వరరావు, సీహెచ్ రాంబాబు, దామా శ్రీనివాసులు, జి.రమేష్, కృష్ణ మోహన్, ఆర్. రాములు, దాసరి రమేష్, తంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో ఉన్న అమ్మానాన్నలను ఆదరించండి



శాంతి కోవెల ఓల్డేజ్ హోం ప్రారంభిస్తున్న డ్వామా పీడీ శీనా రెడ్డి

ఒంగోలు టౌన్: జన్మనిచ్చిన తలిదండ్రులను వృద్ధాప్యంలో మరింత ప్రేమగా ఆదరించాలని డ్వామా పీడీ కొత్త శీనా రెడ్డి కోరారు. మంగళవారం శాంతి కోవెల మహిళా వృద్ధాశ్రమాన్ని ఆయన ప్రారంభించారు. తన ప్రాణాన్ని పణంగా పెట్టి బిడ్డకు జన్మనిచ్చి పెంచి పోషించిన తల్లి రుణం ఎప్పటికీ తీర్చలేమన్నారు. దేవతలాంటి కన్నతల్లిని కళ్లల్లో పెట్టి చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమ్మలేనిదే సృష్టి లేదని, ఆమెకు పాదాభివందనాలు చేస్తున్నానని చెప్పారు. అనంతరం శీనా రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని 20 మంది పెద్దలకు చీరలు పంపిణీ చేశారు. సుహరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో టిని బెల్స్ కిడ్స్ స్కూల్ చైర్మన్ సుజిత శేఖర్, సుంకర అంజి రెడ్డి, వరదా రెడ్డి, వెంకటస్వామి, ఖాదర్ బాష, ఫారుఖ్, సుహరి ఫౌండర్ సాదనాల సురేష్‌బాబు, రాజేష్, చిన్న , ఉష, శేఖర్, హరిష్ పాల్గొన్నారు.



ఉప్పుగుండూరులో తెప్పోత్సవం



రూరల్: మొదటి బహుమతి అందుకుంటున్న సునంద



చీమకుర్తి: విజేతలకు బహుమతులిస్తున్న మారం వెంకారెడ్డి

ఘనంగా సంక్రాంతి సంబరాలు

కొత్తపట్నం: నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ సంబరాలు మిన్నంటాయి. మంగళవారం శ్రీరాం హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ ఆధ్వర్యంలో కె.పల్లెపాలెం గ్రామ పెద్దలైన కాపులు, సమ్మిడుల భార్యాభర్తల జంటలను నూతన వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం వంశీకృష్ణ నివాసం ఆవరణలో జరిగింది. వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామ కాపు అంటే గ్రామాన్ని కాపు కాసేవాడు అంటే గ్రామాన్ని కాపాడేవాడని అర్థమన్నారు. సమ్మిడి అంటే గ్రామ పెద్దల నిర్ణయాన్ని చాటింపు ద్వారా గ్రామం మొత్తం తెలియపరిచేవాడని వివరించారు. సముద్ర తీర ప్రాంత అగ్నికుల క్షత్రియ గ్రామాల ప్రత్యేక సంస్కృతిలో భాగమైన ఈ కాపులను సంక్రాంతి పండగ సందర్భంగా స్మరించుకోవడం సంతోషకర మన్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సదర్భంగా భార్య భర్తలకు వస్త్రాలు పంపిణీ చేస్తామని చెప్పారు. శ్రీవాణి విద్యానికేతన్ డైరెక్టర్లు చాపల వినుకొండయ్య, కోటేశ్వరరావు, ఐటీ కోర్ టీం ఒంగోలు డివిజన్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, ప్రముఖ స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంతకుమారి, ఎముకలు, కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ, ఉప్పలపాడు హైస్కూల్ ఇంగ్లిష్ టీచర్ మహేంద్ర కుమార్ వర్మ, హిందీ టీచర్ ఉమా రజని పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్: గణపతి యూత్‌ఫోర్స్ వారు నిర్వహించిన ఈ మండల స్థాయి ముగ్గుల పోటీల్లో ఉబ్బతోటి పూజా (సునంద) ప్రథమ స్థానాన్ని సాధించి నగదు బహుమతి, మెమొంటో పొందారు. గణపతి యూత్‌ఫోర్స్ నిర్వాహకులు సాతులూరి అంకరావు మాట్లాడుతూ సంక్రాంతి చిహ్నమైన రైతుల పంట దిగుబడి, ప్రకాశం జిల్లా ఒంగోలు జాతీ గిత్త, నల్లమల ఫారెస్ట్‌ను ప్రతిబిస్తూ నెమలి, పక్షులు వేయడంతో మొదటి స్థానాన్ని సునంద అందుకున్నారన్నారు. ద్వితీయ స్థానాన్ని భారతి, త్రితీయ స్థానం మనీషా పొందారన్నారు. పాల్గొన్న వారికి కన్సోలేషన బహుమతులు అందజేసినట్లు తెలిపారు.



ఒంగోలు: పారువేటకు మహోత్సవానికి విచ్చేసిన వీరాంజనేయ స్వామి

క్రికెట్ విజేతలకు బహుమతులు

చీమకుర్తి: సంక్రాంతి పండగ సందర్భంగా పాటిమీదపాలెంలో నిర్వహించిన జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో విజతలకు అద్దంకి వైఎస్సార్ సీపీ పరిశీలకులు మారం వెంకారెడ్డి చేతుల మీదుగా మంగళవారం బహుమతులను అందించారు. ప్రథమ బహుమతి రూ.15,116ను దేవరపాలెం టీం, ద్వితీయ బహుమతిగా రూ.10,116 పాటిమీదపాలెం సీనియర్ టీంకు, తృతీయ బహుమతిగా రూ.7,116ను పాటిమీదపాలెం జూనియర్ టీంకు వెంకారెడ్డి అందించారు. పోకూరి రామకృష్టారెడ్డి, చింతకింది అశోక్, బడే దశరథరామి రెడ్డి, స్థానిక నిర్వాహకులు పాల్గొన్నారు.

ఒంగోలు: స్థానిక పేర్నమిట్టలోని పాణ్య ప్రాపర్టీస్ వారి హిల్‌సిటీ హౌసింగ్ ప్రాజెక్టులో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం, రంగవల్లులు, ఎద్దులను అందంగా అలంకరించడం , గంగిరెద్దుల విన్యాసాలు, సంప్రదాయక నృత్యాలు ఇలా ఒకేటమిటి అంగరంగ వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. రాజకీయ విశ్లేషకులు ఆరా మస్తాన్ మాట్లాడుతూ మొత్తం 50 ఎకరాల్లో సువిశాల వాతావరణంలో నిర్మిస్తున్న హిల్‌సిటీ ఒక మంచి ప్రాజెక్టుగా నిలుస్తుందన్నారు. డబుల్ బెడ్‌రూం, డూప్లెక్స్, ట్రిప్లెక్స్ విల్లాస్‌ల నిర్మాణంతో పాటు 40 రకాల సౌకర్యాలను కల్పించడం నిజంగా అద్భుతమని కొనియాడారు. ప్రాజెక్టు ఎండీ పత్తిపాటి ప్రసాద్, ప్రతినిధులు కోడె శ్రీనివాసరావు, సూధనగుంట అజయ్‌కుమార్, పత్తిపాటి మోనిష్, మూవీస్ డైరెక్టర్ భీమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



గడ్డలగుంటలో బాలినేని ప్రణీత్‌రెడ్డి, వెలనాటి మాధవలను గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు

అత్యంత వైభవంగా తెప్పోత్సవం

నాగులప్పలపాడు: ఉప్పుగుండూరు గ్రామంలోని ఆళ్వారాజుల రుక్మిణి సత్యభామ శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానానికి సంబంధించి ఊరచెరువులో తెప్పోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. మంగళవారం జరిగిన తెప్పోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్టారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి దీవి శ్రీధర్‌బాబు నేతృత్వంలో అనంతరం జరిగిన పూజా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు మాదాసు రాంబాబు, కొంజేటి సురేష్, పెంట్యాల శ్రీనివాసరావు, దేవరకొండ వెంకటేశ్వర్లు, ఈఓ మినిశెట్టి శ్రీనివాసరావు, పాండురంగయ్య పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు తెప్పోత్సవాన్ని ఆసక్తిగా తిలకించారు. ఒంగోలు చిన్నారులచే నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.

పారువేటకు తరలిన ఉత్సవ మూర్తులు

ఒంగోలు మెట్రో: జిల్లా కేంద్రంలోని వివిధ ఆలయాల్లో ఉత్సవ మూర్తులను పారువేట మహోత్సవానికి తీసుకుని వచ్చారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం కనుమ పండగ సందర్భంగా నగరంలోని గద్దలగుంట ప్రాంతం పారువేట మహోత్సవానికి అంగరంగ వైభవంగా ముస్తాబైంది. పట్టణంలోని 36 దేవస్థానాల నుంచి నుంచి దేవీ దేవతలు ఊరేగింపుగా గద్దలగుంట రామాలయం ప్రాంతానికి వచ్చి వెనుతిరగడం ఆనవాయితీ. కొన్ని వందల సంవత్సరాల నుంచి ఈ ఆచారం కొనసాగుతోంది. తమ నాయకులను స్వాగతిస్తూ అనుచరులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మున్సిపల్ సిబ్బంది, పోలీసువారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగినంత బందోబస్తు, ఏర్పాట్లు చేశారు.

బహుమతుల ప్రదానం

గద్దలగుంట గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. బహుమతి ప్రదానోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా ఎంతో వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ నిర్వాహకులను ఆమె అభినందించారు. సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద వాకింగ్ ట్రాక్, జిమ్, మార్షల్ ఆర్ట్స్, యోగా శిక్షణ శాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిగ శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుడు బాలినేని శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, స్థానికుల సహకారంతో గద్దలగుంట పార్క్, మహాప్రస్థానం, ఆరామ క్షేత్రం వంటివే కాకుండా ఇటీవల మహిళల సర్వతోముఖాభివృద్ధికి స్త్రీ శక్తిభవన్ భవన్ కూడా నిర్మించామని పేర్కొన్నారు. ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు సభ్యులు కుర్రా ప్రసాద్‌బాబు, రైజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతకుమారి, ఓరియంటల్ స్కూల్ ప్రధానోపాధ్యాయిని పద్మావతి, విశ్రాంత పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఈదుపల్లి అంకబాబు, లేళ్ల సుమన్, ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. 14 రకాల ఆటల పోటీలో గెలుపొందిన వందమందికి బహుమతులు ప్రదానం చేశారు .నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించారు. చందు డాన్స్ అకాడమీ చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.



ఒంగోలు: విజేతలకు బహుమతులను ఇస్తున్న నిర్వాహకులు



నాగులప్పలపాడు: స్వామివారి సేవలో ఎంపీపీ అంజమ్మ కృష్టారెడ్డి దంపతులు



హిల్‌సిటీ సంక్రాంతి సంబరాల్లో ఆరా మస్తాన్ తదితరులు



ఒంగోలు: సంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు



ఒంగోలు: పారువేటలో మహోత్సవంలో పాల్గొన్న భక్తులు



కె.పల్లెపాలెంలో వస్త్రాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ శాంతకుమారి, వంశీకృష్ణ, కోటేశ్వరరావు

ముగిసిన ధనుర్మాస వేడుకలు



చీమకుర్తి: మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఇన్‌చార్జి శివప్రసాదరెడ్డి



చీమకుర్తి:ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తున్న ప్రేక్షకులు

చీమకుర్తి: అగ్రహారం గ్రామంలో వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామి, గోదాదేవి ఆలయం పరిధిలో ధనుర్మాస వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా సోమవారం ఆలయం సన్నిధిలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై స్థానిక జిల్లా ఇన్‌చార్జి మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. మరుసటి రోజు ఆలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామి రథోత్సవం జరిగింది.



అగ్రహారం రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

వాలీబాల్ విజేత మాదాసు టీం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు



హోరాహోరీగా తలపడుతున్న జట్లు

ఒంగోలు టౌన్: సంక్రాంతితో పాటు ఉప్పుగుండూరు మాజీ సర్పంచ్ మాదాసు కృష్ణమూర్తి జయంతి పురస్కరించుకొని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో మాదాసు మెమోరియల్ టీం విజేతగా నిలిచింది. మూడు రోజులుగా జరుగుతున్న పోటీలు మంగళవారం ముగిశాయి. విజేతగా నిలిచిన జట్టుకు రూ. 10116 నగదు బహుమతిని వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు మాదాసు రాంబాబు అందజేశారు. రెండో స్థానం సాధించిన కనపర్తికి చెందిన శ్రీరామ్ యూత్‌కు 7116 రుపాయలను సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అధినేత బెల్లంకొండ రామకృష్ణ , మూడో స్థానం సాధించిన కండ్లగుంట యూత్‌కు నగదు బహుమతి 5116 రూపాయలను ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొంజేటి సురేష్‌బాబు అందజేశారు. నాలుగో బహుమతి 3116 రుపాయలను ప్రవీణ్ ఫ్రెండ్స్ టీంకు ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు అందజేశారు. సర్పంచ్ దేవరకొండ జయమ్మ, ఎంపీటీసీలు తాటి అనురాధ, మున్నంటి వెంకటరావు, సొసైటీ చైర్మన్ ఉప్పుగుంటూరి శ్రీనివాస ప్రసాద్, అమరా సుబ్బారావు, పి.యానాది, ప్రవీణ్, నాగరాజు, వజ్రంబాబు పాల్గొన్నారు.

ఘనంగా గోపూజోత్సవం

చీరాల అర్బన్: పట్టణంలోని నల్లగాంధీబొమ్మ సెంటర్‌లో శ్రీమహాలక్ష్మమ్మ అమ్మవారి మందిర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వాడరేవు రామానంద సరస్వతి స్వామిజీ విచ్చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో 50 ఆవులకు కమిటీ తరుపున దాణా గిన్నెలను అందించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో మందిర కమిటీ అధ్యక్షులు మునిపల్లి శంకరరావు, సెక్రటరీ చింతా రమేష్, ట్రెజరర్ మద్దాల రాధాకృష్ణమూర్తి, యింతేటి వాసుబాబు, ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



గోపూజ నిర్వహిస్తున్న రామానంద స్వామిజీ

అంబేద్కర్ ఆలోచనా విధానంతో జాతి విముక్తి



బహుజన రచయిత జాలాది మోహన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఒంగోలు టౌన్: అంబేద్కర్ ఆలోచనావిధానమే జాతి విముక్తికి ఏకైక మార్గమని దళిత సేన జాతీయ అధ్యక్షుడు జేబీ రాజు అన్నారు. మంగళవారం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవా స్థంబ్ జిల్లా కమిటీ తొలి సమావేశం జరిగింది. అంబేద్కర్ లేకపోతే జాతి యావత్తు చీకట్లో మగ్గిపోవాల్సి వచ్చేదని సేవా స్థంబ్ జాతీయ అధ్యక్షుడు కందుల నాగేశ్వరరావు అన్నారు. యువతరం అంబేద్కర్‌ను అధ్యయనం చేయడం ద్వారా తమ మర్గాన్ని నిర్దేశించుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కరిజం ఒక్కటే ఈ దేశాన్ని సంపూర్ణ అభివృద్ధి వైపు నడిపిస్తుందని, మానవతావాదాన్ని పెంపొదిస్తుందన్నారు. మతోన్మాదం ఏ దేశానికైనా ప్రమాదమేనని , ప్రజలు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని కోరారు. చదువు ఒక్కటే ప్రజలను వెలుతురు వైపు నడిపిస్తుందని, ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రచయిత జాలాది మోహన్, మాజీ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, కరవది సుబ్బారావు, బాబురావు, వద్దిముక్కల సురేష్ పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత



నిత్యావసరాలను అందజేస్తున్న పీజీఎస్ఎఫ్

ఒంగోలు టౌన్: ఆంధ్ర ప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి ఆధ్వర్యంలో నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీల నిర్వహిస్తున్న శక్తి సదన్ మహిళా షెల్టర్ హోంకు సంక్రాంతి పండగను పురస్కరించుకొని నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా గ్లోబల్ ఎన్ఆర్ఐస్ ఫోరం (పీజీఎన్ఎఫ్) సంస్థ ప్రతినిధి డా.కొర్రపాటి సుధాకర్ మంగళవారం 40 వేల రుపాయల నిత్యావసరాలను అందజేశారు. తేళ్ల అరుణ, బీరం అరుణ, నాళం నరసమ్మ, గుంటుపల్లి శ్రీదేవి పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న ఆటో



రోడ్డుపై పడిఉన్న అద్దేపల్లి సురేష్

మేదరమెట్ల: ఆటో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈఘటన మంగళవారం మండలంలోని బొడ్డువానిపాలెం సమీపంలో చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. అద్దంకికి చెందిన అద్దేపల్లి సురేష్ ఆటో నడుపుకొంటూ నాగులుప్పలప్పాడు బయలు దేరాడు. ఆటో బొడ్డువానిపాలెం సమీపానికి రాగానే డివైడర్‌ను ఢీకొంది. దీంతో సురేష్ రోడ్డుపై పడిపోగా ఆటో పొలంలోకి దూసుకుపోయింది. ఈప్రమాదంలో సురేష్‌కు స్వల్పగాయాలు కాగా 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మేదరమెట్ల పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు: ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ టీచర్స్‌గిల్డ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్‌కే చిన్నప్ప ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సెయింట్ థెరెస్సా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రకాల డీఏ, పీఆర్‌సీ అరియర్స్ మండల విద్యాశాఖ అధికారులు కన్ఫర్మ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. కోదూరి వెంకట్రావు, సీహెచ్ ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.